క్లుప్తంగా

వసతుల కల్పనకు కృషి

నేరేడుచర్ల : మండలంలోని పుల్గంబండతండాలో గల అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా పరిషత్ నిధులు రూ. 2.5 లక్షలతో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ పనులను జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బదావత్ సైదమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు బాలునాయక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, అంగన్‌వాడీ టీచరు సైదమ్మ ఉన్నారు.

సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షుడిగా బాదె నర్సయ్య

గరిడేపల్లి : తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ గరిడేపల్లి నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బాదె నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుండు గురువయ్య, జాయింట్ సెక్రటరీగా ప్రకాశం, కోశాధికారిగా తోడేటి వెంకటేశ్వర్లు, నకిరేకంటి సైదులు, అంజిరెడ్డి, వెంకట్, నర్సింహారెడ్డి, సోమయ్య, మట్టయ్య, నారాయణ, రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

మాతృమూర్తులకు పాద పూజ



తల్లిదండ్రులకు పాద పూజ చేస్తున్న కూతుర్లు

నేరేడుచర్ల : వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కేసీ గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా శనివారం నేరేడుచర్లలో వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో మాతృమూర్తులకు పాదాభివందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వర్‌రావు, పాలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, సభ్యులు నటరాజ్, కవిత, వెంకటేశ్వర ప్రసాద్, వసంతలక్ష్మి, మాధురి, లక్ష్మణ్ ఉన్నారు.

ఏకలవ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

మునగాల : మండలంలోని మాధవరంలో శనివారం ఏకలవ్య సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో గల 35 కుటుంబాలు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంభం భిక్షం, ఉపాధ్యక్షుడిగా కుంభం గోవింద్, ప్రధాన కార్యదర్శిగా కుంభం వీరకర్ణతో పాటు ఐదుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

టీడీపీకి నరేందర్‌గౌడ్ రాజీనామా

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడం తదితర కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడు మృతి



రామకృష్ణ (ఫైల్)

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మచ్చ రామకృష్ణ (45) శనివారం ఉదయం తన స్వగ్రామమైన గరిడేపల్లి మండలం పొనుగోడులో ఇంటి వద్ద గుండెపోటుతో మృతి చెందారు. ఆయన అకాల మృతి పట్ల ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె.షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో శనివారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దొంగరి సురేష్, అధ్యక్షుడిగా ఉడుముల నరేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి శ్రీకాంత్, కోశాధికారిగా పాలపాటి రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గునుగుండ్ల రంజిత్, సొంపంగు మధు, వడ్లమూడి నరేష్, సహాయ కార్యదర్శులుగా చెవుల రవితేజ, ఉడుముల సందీప్, రెపల్లె చంటి, పల్లపు రవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోదేశి నాగేశ్వరరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, కాంగ్రెస్ నాయకులు పిచ్చయ్య, లింగయ్య, రవి పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నేరేడుచర్ల : వీఓఏలకు వేతనాన్ని రూ.3500 నుంచి రూ.8 వేలకు పెంచుతూ ప్రభుత్వం జీఓ విడుదల చేయడాన్ని హర్షిస్తూ శనివారం వీఓఏల సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్లలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఏపీఎం నాగేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, నాయకులు శ్రీనివాస్, జగతయ్య, సైదులు, వీఓఏ రామయ్య ఉన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



మఠంపల్లి : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజలు



కోదాడరూరల్ : గణపవరంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, ప్రజలు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో పూలమాల వేస్తున్న సుతారి శ్రీనివాస్, నాయకులు



హుజూర్‌నగర్ : వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మునగాలలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు

కోదాడ : తెలుగు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషిచేసిన మహా నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పలువురు నేతలు అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, పందిరి నాగిరెడ్డి, వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, బాగ్దాద్, చింతలపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో..

బాలాజీనగర్‌లో గిరిజన నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రవినాయక్, రాజునాయక్, రత్తీరాం నాయక్, కృష్ణ, శంకరాచారి, చంద్రశేఖర్, బాలాజీ, హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజాపాలన అందించిన నేత వైఎస్సార్

హుజూర్‌నగర్ : ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాపాలన అందించిన నేత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తన్నీరు మల్లికార్జున్, సాముల శివారెడ్డి, నిజాముద్దీన్, కస్తాల శ్రావణ్, రాజునాయక్, గల్లా వెంకటేశ్వర్లు, పి.అంజిరెడ్డి, వీరారెడ్డి, గిరిబాబు, ఎం.సత్యనారాయణ, రాము, గురువయ్య, మహేష్, వీరబాబు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో..

హుజూర్‌నగర్ : దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని టౌన్ హాల్‌లో గల వైఎస్ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే.సైదా, జక్కుల మల్లయ్య, పోతుల జ్ఞానయ్య, సైదులు, సత్యనారాయణ, రామూర్తి, ఉద్దండు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్, పలు పార్టీల నాయకులు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. రామలక్ష్మీపురంలో కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అన్నెం పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ కన్నారెడ్డి, శేష గిరిరావు, లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, సైదులు, సుందర్‌రావు, వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మయ్య, వీరయ్య, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, సింగిల్‌విండో చైర్మన్లు, వార్డు సభ్యులు ఉన్నారు.

గణపవరంలో...

గణపవరంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్ల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొమరబండలో..

పట్టణ పరిధిలోని కొమరబండలో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మునగాల : మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకలను శనివారం అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు మండవ శ్రీనివాస్‌గౌడ్, కాసర్ల వెంకట్, పసుపులేటి గోపి, చింతకాయల శ్రీనివాస్, తురక వెంకన్న, నారాయణ, రాము, నాగేశ్వరరావు, సతీష్, అజిత్, ప్రదీప్, గురుస్వామి, మంజు పాల్గొన్నారు.

కలకోవలో..

మండలంలోని కలకోవలో కాంగ్రెస్ మండల నాయకుడు మండవ చంద్రయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జూకూరి నిరంజన్, మండపల్లి ఉమామహేశ్వరరావు, గుండు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, రామారావు పాల్గొన్నారు.

విజయరాఘవపురంలో..

మండలంలోని విజయరాఘవపురంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదేశి నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉడుముల నరేష్, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకలను వైఎస్సార్‌టీపీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నేరేడుచర్ల, చింతలపాలెం మండలాల అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, షేక్ అబ్దుల్ రహీం, ఉపేందర్, మట్టపల్లి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలో దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని శనివారం వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ పట్టణ అధ్యక్షుడు కుక్కడపు ఉపేందర్‌గౌడ్, నాయకులు రమేష్, వెంకన్న, నాగరాజు, ఉపేందర్, శ్రీను, సతీష్, రమేష్, సురేష్, వెంకటేశ్వర్లు, సైదులునాయక్, వీరేష్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు పెదవీడులో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు ఆదూరి స్రవంతీకిషోర్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, కర్నె వెంకన్న, జార్జిరెడ్డి, ఇన్నారెడ్డి, మధుసుదన్‌రెడ్డి, మహేష్‌గౌడ్, విక్టర్‌రెడ్డి, కర్నె వెంకటేశ్వర్లు, నాగయ్య, థామస్‌రెడ్డి, ఆంతోనిరెడ్డి, బాలశౌరెడ్డి, చిన్నపురెడ్డి, ఆనందరెడ్డి, జోసెఫ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కరీం, గురువయ్య, ఆదిరెడ్డి, శ్రవన్ యాదవ్, కోటిరెడ్డి, నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : రామలక్ష్మీపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



నేరేడుచర్ల : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు



మఠంపల్లి : పెదవీడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కోదాడ : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, నాయకులు



కోదాడ : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు నాగిరెడ్డి తదితరులు



కోదాడ : బాలాజీనగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గిరిజన నాయకులు



కోదాడరూరల్ : కొమరబండలో..



మునగాల : కలకోవలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



మునగాల : విజయరాఘవపురంలో..

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ ప్రమీల

గరిడేపల్లి : మహిళలు ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని వైస్ ఎంపీపీ ప్రమీలావెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కల్మల చెరువు గ్రామంలోని గ్రామ అభివృద్ధి కమిటీ కార్యాలయంలో కేవీకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్త, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ మాట్లాడుతూ కేవీకే ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళలకు టైలరింగ్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త నరేష్, అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు ఉన్నారు.

టీటీడీ బోర్డు సభ్యుడు సాముల రాంరెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్ : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ఎన్నికైన హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డిని శనివారం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, రమేష్, రామకృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిరిపురం గ్రామ సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ కోరారు. శనివారం గ్రామంలో లేబర్ కార్డు ఉన్న వారికి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు 50 రకాల వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సీఎస్సీ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ తారక్, సీసీ రమేష్‌చంద్ర, గుండ్లపల్లి బుచ్చిరాములు, హెల్త్‌కేర్ వైద్య బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల క్రీడలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు బహుమతులు పొందినట్లు ప్రిన్సిపాల్ రాధాకృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ నందానాయక్ శనివారం తెలిపారు. కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రథమ బహుమతులు, ఇతర బహుమతుల పొందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు. ఉపాధ్యాయులు రమేష్, పీఈటీలు మధుసూదన్ రావు, విజయ్, నాగజాను, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మఠంపల్లిలో మండల స్థాయి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మండల స్థాయి బాలికల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో మండలంలోని పలు పాఠశాలల బాలికలు 300 మంది వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో తలపడ్డారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఎంపికైన జట్లకు ఈనెల 12, 13, 14 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో క్రీడా పోటీలు ఉంటాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, గురుకుల ప్రిన్సిపాల్ మంజుల, తహసీల్దార్ మంగా, ఎంఈఓ చత్రునాయక్, గుండా బ్రహ్మారెడ్డి, నియోజకవర్గ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ మన్నెం సీతారామిరెడ్డి, పీఈటీలు బాల్‌రెడ్డి, నాగమణి, మైసయ్యగౌడ్, వెంకటేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి, వీరాస్వామి, నాగరాజు, పతీష్, తరుణ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన

మేళ్లచెరువు : మండలంలోని వేపలమాధవరం గ్రామంలో సుమారు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన పల్లె దవాఖాన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ఆయన వెంటన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలో ఆలయాలు అభివృద్ధి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



శ్రీరంగాపురంలో గంగమ్మ ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నడిగూడెం : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శ్రీరంగాపురంలో గంగమ్మ దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. గత పాలకులు దేవాలయాల అభివృద్ధిని విస్మరించారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరరావు, కాగితరామచంద్రాపురం సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాగు నీరు విడుదల చేయాలని ధర్నా



హుజూర్‌నగర్ : ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : ఎండుతున్న పంటలను కాపాడేందుకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పులిచింతల అంజిరెడ్డి అన్నారు. సాగర్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డీటీ కమలాకర్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు ఇంకిపోవడంతో ఆయకట్టులో చెరువులు, బావులు, బోర్లు ఎండిపోతున్నాయని అన్నారు. తాగునీటికి కటకట ఏర్పడుతోందని చెప్పారు, పంటలను కాపాడేందుకు వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాముల శివారెడ్డి, నిజాముద్దీన్, శ్రవణ్, రాజా, జి.వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, గిరిబాబు, సత్యనారాయణ, రాము, గురువయ్య, మహేష్, వీరబాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

మునగాల : ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరి పొలాలు నీరందక ఎండిపోతున్నాయని ప్రభుత్వం తక్షణమే సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చందా చంద్రయ్య, డి.స్టాలిన్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని గణపవరం నిర్వహించిన రైతు సంఘం గ్రామ శాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వర్షాలు లేక భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి బోర్లు, బావులు ఎండిపోయాయన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు దాసరి ఎల్లయ్య, పగిళ్ల సైదులు, కందుల కనకయ్య, సీపీఎం గ్రామ కార్యదర్శి చందా వెంకన్న పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటు నమోదును వినియోగించుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రత్యేక ఓటు నమోదును వినియోగించుకోవాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఓటు నమోదుపై అవగాహనలో భాగంగా శనివారం హుజూర్‌నగర్‌లోని కొత్త బస్టాండ్ నుంచి గాంధీ పార్క్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. నూతన ఓటు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు ఈనెల 3 వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు నాగార్జునరెడ్డి, జ్యోతి, శ్రీదేవి, మంగ, డీటీలు కమలాకర్, సుధారాణి, సీనియర్ అసిస్టెంట్ సుశీల, ఆర్‌ఐలు శశిధర్, రజనీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, సీఐ రామలింగారెడ్డి, ఎస్‌ఐ హరికృష్ణ, పురప్రముఖులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ‘తేజ’ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన తేజ స్కూల్ విద్యార్థులతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోదాడరూరల్ : వరంగల్‌లోని ఎన్‌ఐటీ క్యాంపస్‌లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన యూ- జీనియస్ క్విజ్- 2023 పోటీల్లో పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయ విద్యార్థులు రేహాన్, మిథున్‌సాయిలు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి 400 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోరెడ్డి తెలిపారు. వీరు అక్టోబర్‌లో నిర్వహించే జాతీయ స్థాయి ఫైనల్ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా సత్యమ్మ, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం



విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఓజో సభ్యులు, ప్రజలు

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని గోపాలాపురంలో గల ఎస్సీ కాలనీలో శనివారం సత్యమ్మ, ముత్యాలమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సన్నాయి మేళాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగసైదయ్య, ఎంపీటీసీ రాజారావు, ఓజో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు పిల్లుట్ల వీరయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, కాకునూరి శివారెడ్డి, వేణు, మధు, మహేష్, నాగరాజు, సునీల్, వినయ్, అనీల్, నాగరాజు, మహేష్, నరేష్, రజాక్, రఫీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కోదాడ : న్యూయార్క్‌లో పవణ్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మేకల సతీష్‌రెడ్డి, తదితరులు

కోదాడ : తమ అభిమాన నాయకుడు పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను న్యూయార్క్ నగరంలోని టైం స్కేర్ వద్ద భారీగా నిర్వహించినట్లు ఎన్‌ఆర్‌ఐ, కోదాడ నియోజకవర్గ జనసేన నాయకుడు మేకల సతీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 150 అడుగుల ఎత్తు గల పవణ్‌కళ్యాణ్ ఫొటో ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కోదాడ నుంచి తాను పోటీ చేస్తానని, పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

హుజూర్‌నగర్ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం హుజూర్‌నగర్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్.నాగేశ్వరరావు, పలువురు అభిమానులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జనచైతన్య ట్రస్టు సభ్యులు వంశీ, సాయి, శివ, కిరణ్‌సాయి, రాంబాబు, జానిమీయా, రాంబాబు, నవీన్, మీరా, అందే శ్రీను, ల్యాబ్ శ్రీను, ప్రవీణ్, సాయి చరణ్, రాకేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ప్రముఖ సినీ నటుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని శనివారం హుజూర్‌నగర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గజనబాయిన సైదులుయాదవ్, ఎస్‌కే హుసన్‌మియా, నాగరాజు, రాజు, తేజ, సత్యనారాయణ, వినాయకరావు, ఫయాజ్, విజయ్, ఉదయ్, భరత్, అల్లావుద్దీన్, శ్రీను, మధు, శివ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.